మోసం చేయడమే చంద్రబాబు నైజం


జొన్నగిరిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య

తుగ్గలి: అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడమే టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం సాయంత్రం జొన్నగిరిలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగించారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు రైతు, డ్వాక్రా రుణ మాఫీ పేరుతో రైతులు, మహిళలను మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభిమానాన్ని చూరగొన్న శ్రీదేవి శాశ్వత ఎమ్మెల్యే అని బీవై రామయ్య స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వంలో తెల్లవారుజామునే ఇళ్లకు వెళ్లి వలంటీర్లు పింఛన్లు అందిస్తుంటే ఓర్వలేక టీడీపీ అడ్డుకుందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను ఇబ్బందులు పెట్టిన టీడీపీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఎన్నికల తర్వాత జిల్లాలో టీడీపీ ఆఫీసులకు తాళాలు వేసుకోక తప్పదన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన తమను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు జిట్టా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: పదో తరగతిలో 564 మార్కులతో సత్తాచాటిన కేజీబీవీ విద్యార్థిని, దేశాయ తండాకు చెందిన రమావత్ ధరణిని సోమవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అభినందించారు. విద్యార్థినిని పూలమాలతో సన్మానించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పేదరికం పోవాలంటే ప్రతిఒక్కరూ చదువుకోవాలని సూచించారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

కృష్ణగిరి: గత ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని, ఆయన్ను మరోసారి ఆశీర్వదిస్తే మరింత మెరుగైన పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. ఆమె సోమవారం మండల పరిధిలోని చుంచుఎర్రగుడి గ్రామంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేశ సుభాషిణి, సర్పంచ్ మహాదేవమ్మ, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని రామలింగేశ్వర స్వామి, మస్తానయ్య దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ జిల్లా యువజన కార్యదర్శి లక్ష్మికాంత రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పార్టీ అని చెప్పారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం జగనన్న గడప గడపకు సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. మరోసారి జగనన్నను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం అందుతాయన్నారు. డబ్బులతో రాజకీయం చేయాలని చూస్తున్న టీడీపీ అభ్యర్థులకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న బ్రిడ్జి సమస్యను రూ.50 లక్షలతో పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసివచ్చినా వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం ఖాయం అని, మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావడం తథ్యమన్నారు. నాయకులు వైస్ ఎంపీపీ రాజేష్, లక్ష్మికాంతరెడ్డి, భీమిరెడ్డి, గిడ్డయ్య, వెంకటేశ్వరరెడ్డి, జనార్దన్, బాల వెంకటరాముడు, మద్దయ్య, రామకృష్ణ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వైస్ సర్పంచ్ రంగన్న, వార్డు మెంబర్లు

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆలూరు రూరల్: ఆలూరు మండలంలోని మొలగవల్లికి చెందిన టీడీపీ వైస్ సర్పంచ్ రంగన్న, వార్డు మెంబర్లు మంగయ్య, ధనుంజయ, కార్యకర్తలు మల్లేష్, బంగి మారుతి, రాజేష్, యోగి, ఎర్రిస్వామిలతో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి, నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మొలగవల్లి రామాంజినేయులు, గుర్రం అనీల్, రఘు తదితరులు ఉన్నారు. అలాగే హొళగుంద మండలం చిన్న హ్యాట గ్రామానికి చెందిన ముద్దప్ప, శ్రీనివాసులు, మౌనేష్, శివప్ప, మహేష్, విజయ్, మహేంద్రలతో పాటు 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

చిప్పగిరి: హాలహర్వి మండలం సులువాయి గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల నాయకులు దాదాపు 35 కుటుంబాల వారు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. చిప్పగిరిలోని ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరగా ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని, టీడీపీ కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. మౌలాలి, మల్లి, మహమ్మద్ రఫీ, పెద్ద వన్నూర్ సాబ్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉచ్చాయోత్సవం

హొళగుంద: గజ్జహళ్లి పోతులింగేశ్వర స్వామి జాతరలో భాగంగా సోమవారం ఉచ్చాయోత్సవం ఘనంగా జరిగింది. ఉచ్చాయంలో ప్రతిష్ఠించిన స్వామి విగ్రహానికి పూజారులు మహామంగళారతి, పూజలు నిర్వహించగా భక్తులు ఉచ్చాయాన్ని లాగారు. జాతరలో రథోత్సవానికి ముందు రోజు ఉచ్చాయం, పల్లకీ సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. నేడు సాయంత్రం రథోత్సవం, 24న లంకాదహనం, 25న వసంతోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.


గజ్జహళ్లిలో ఉచ్చాయాన్ని లాగుతున్న భక్తులు

క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

తుగ్గలి: మండల పరిధిలోని చెన్నంపల్లిలో చేపడుతున్న ఉపాధి పనులను సోమవారం ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీడీ పక్కీరప్ప పరిశీలించారు. కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎండతీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు, తాగు నీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకునేలా చూడాలని ఫీల్డ్‌అసిస్టెంట్ నాగిరెడ్డి, సీనియర్‌మేట్ సవాసప్పకు సూచించారు. వారి వెంట ఏపీఓ రామకృష్ణ, ఈసీ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ


పూజలందుకుంటున్న సిద్ధప్ప స్వామి

ఆలూరు రూరల్: మండలంలోని కమ్మరచేడు గ్రామంలో కాడ సిద్ధప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శంభులింగేశ్వర స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం స్వామివారికి అర్చకులు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

ఆలూరు: గ్రామానికి 3 కి.మీ దూరంలో కొలువుదీరిన బెళ్లగుండ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం సీతారాములు కల్యాణోత్సవం అగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా గణపతి హోమం, శాంతి హోమం కార్యక్రమాలను వేదమంత్రోచ్ఛరణతో చేపట్టారు. అదేవిధంగా అర్చకులు రెండు విభాగాలుగా విడిపోయి సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు కల్యాణంలో పాల్గొనిఅక్షింతలు వేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. మంగళవారం సాయంత్రం రథోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

మద్దికెర: మార్చి 31వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు కూలీల కుటుంబాలకు రూ.20 వేల చొప్పున లక్ష ఆర్థిక సాయం అందిస్తానని మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వరరెడ్డి సోమవారం తెలిపారు. త్వరలోనే బాధిత కుటుంబసభ్యులను కలిసి ఆర్థిక సాయం అందిస్తానన్నారు. గతనెలలో మిరప పంటను కోసేందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మద్దికెర సమీపంలో టైరు పేలి వాహనం బోల్తా పడిన ప్రమాదంలో ఐదుగురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే.

ట్యాంకర్లతో నీటి సరఫరా

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారంలో పక్కీరప్పతాత రథోత్సవం సందర్భంగా పారా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నట్లు సభ్యులు పారా విశ్వనాథ్, పారా రామచంద్రప్రసాద్ సోమవారం తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే రథోత్సవం పురస్కరించుకొని ఉత్సవాలకు వచ్చే భక్తులు, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా మూడు రోజులు పాటు నీటిని సరఫరా చేస్తామన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

హొళగుంద: మార్లమడికి చెక్‌పోస్ట్ వద్ద సోమవారం 288 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పెద్దయ్యానాయుడు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద సెబ్ ఎస్‌ఐ రామ్మూర్తితో కలిసి తనిఖీలు చేస్తుండగా హాలహర్వి మండలం విరుపాపురానికి చెందిన వ్యక్తి బైక్‌పై కర్ణాటక నుంచి మద్యం ప్యాకెట్లను తీసుకొస్తూ పోలీసులను చూసి సరుకును, బైక్‌ను అక్కడే వదిలి పరారైనట్లు వెల్లడించారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం ప్యాకెట్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి


ఆసుపత్రిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్

వెల్దుర్తి(కృష్ణగిరి): ఆసుపత్రిని, పరిసరాలను శుభ్రంగా ఉంచడంతోపాటు ప్రతి ఒక్క వైద్యుడు అందుబాటులో ఉండాలని, హైరిస్క్ గర్భిణుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. ఆయన సోమవారం వెల్దుర్తి సీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. ఇన్, అవుట్ పేషెంట్లకు, డెలివరీ వార్డుల్లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టాక్, ల్యాబ్‌ను, రికార్డులను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు నీడలో ఉండాలని సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ బాలచంద్ర రెడ్డి, వైద్యాధికారులు రంగస్వామి, ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

కేజీబీవీ తనిఖీ

చిప్పగిరి: స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సోమవారం ఏపీసీ విజయజ్యోతి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలపై ఆరా తీశారు. విద్యాలయ నిర్వహణలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు రావడంతో తనిఖీ చేసినట్లు ఏపీసీ తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని చెప్పారు.

ఐదో రోజు ఆరు నామినేషన్లు


వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుట్టా రేణుక తరఫున నామినేషన్ వేస్తున్న పార్టీ పట్టణాధ్యక్షుడు బుట్టా రంగయ్య

ఎమ్మిగనూరుటౌన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎమ్మిగనూరు అసెంబ్లీ స్థానానికి సోమవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తరఫున మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు బుట్టా రంగయ్య ఒక సెట్, 14వ వార్డు కౌన్సిలర్ ఖాశింబేగ్ ఒక సెట్, 6వ వార్డు కౌన్సిలర్ ఎంకె శివప్రసాద్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తూ ఆర్వోకు పత్రాలను అందజేశారు. అలాగే టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి ఒక నామినేషన్ దాఖలు చేయగా, ఆయన సతీమణి బి.నిత్యాదేవి తరఫున తిమ్మారెడ్డి ఒక సెట్ నామినేషన్ వేశారు. బీఎస్పీ నుంచి కె.రాఘవేంద్ర నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి తెలిపారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



ఎమ్మిగనూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా రేణుక సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: పేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగనన్న నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలుచేశారని, మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక విన్నవించారు. ఆమె సోమవారం పట్టణంలోని 30, 31వ వార్డుల్లో రాష్ట్ర వీరశైవలింగాయత్, కుర్ణికరికల కార్పొరేషన్ చైర్మన్లు రుద్రగౌడ్, బుట్టా శారదమ్మ, కౌన్సిలర్లు సిద్ధశ్రావణి, చెన్నమ్మ, నాయకులు కె.విశ్వనాథ్, శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి సంక్షేమ ప్రధాత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గత టీడీపీ పాలనలో అవినీతి రాజ్యమేలిందని జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెప్పి వైఎస్ఆర్‌సీపీకి అఖండ విజయం అందించాలని కోరారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను విన్నవించారు. జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షులు రియాజ్‌అహమ్మద్, పార్టీ నాయకులు బీఎస్ నాగరాజు, అబ్రార్, కేశవరెడ్డి, సుధాకర్, విశ్వనాథ్‌రమేష్, కోటకొండ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

ఎమ్మిగనూరుటౌన్: నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిలోని ముఖ్యనాయకుల్లోనే అసంతృప్తి జ్వాల రగులుకోవడంతో కూటమికి బీటలు వారుతున్నాయి. ఆయా పార్టీల శ్రేణులు వైఎస్సార్‌సీపీలో చేరేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గోనెగండ్ల మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి, పెద్దమరివీడు దస్తగిరి ఆధ్వర్యంలో గంజిహళ్లి గ్రామ మాజీ సర్పంచ్ పెద్దయ్యతో పాటు నాయకులు దేవరాజ్, మహేష్, దావీద్, నరసన్న, మారెప్ప, తిక్కయ్య, హిజ్రాయిల్, సోలమాన్, పురుషోత్తం, విజయ్‌కుమార్, సుధాకర్‌తోపాటు మరో వంద మంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బుట్టా రేణుక, రుద్రగౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా పాత బోదెపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు హనుమప్ప, శేఖర్, గోవిందు, రాజశేఖర్, రవి, వెంకటేష్, వెంకన్న, తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే పట్టణంలోని 21వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తారా రాజశేఖర్, సయ్యద్ చాంద్ ఆధ్వర్యంలో వార్డుకు చెందిన టీడీపీ నాయకులు వసిమ్, విజయ్, ఉరుకుంద, అశోక్, రాజేష్, సత్తన్న, యునుష్, దండు వెంకటేష్‌లతో పాటు మరో 80 మంది వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి బుట్టా రేణుక కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి


గోనెగండ్లలో ప్రచారం చేస్తున్న బుట్టా ప్రతుల్

గోనెగండ్ల: సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుట్టా ప్రతుల్ కోరారు. ఆయన సోమవారం గోనెగండ్లలోని 6వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మేలును వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గత టీడీపీ హయంలో అభివృద్ధిని విస్మరించారని, జన్మభూమి కమిటీల పేరుతో దోచుకోవడం తప్ప చేసింది ఏమి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని గుర్తచేశారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుట్టా రేణుక, బీవై రామయ్యలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బందెనవాజ్, దొరబాబు, ఎస్‌బీ మన్సూర్, భాస్కర్ రెడ్డి, మురళి నాయుడు, గోవింద్, అల్లబండ గౌస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కృష్ణగిరి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం మండల పరిధిలోని హైవే-44పై అమకతాడు టోల్‌ప్లాజా వద్ద సీఐ సురేశ్‌కుమార్ రెడ్డి ఎస్ఎస్‌టీ టీమ్‌తో కలిసి మద్యం, అక్రమ నగదు రవాణాపై దృష్టి సారించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సీఐ, ఎస్ఎస్‌టీ టీమ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతి క్షణం జాగరూకతతో తనిఖీలు కొనసాగిస్తామన్నారు. వెల్దుర్తి ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ముస్లింల అభ్యున్నతే జగనన్న ధ్యేయం


ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

గోనెగండ్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, ఆయన బాటలోనే సీఎం జగనన్న ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక అన్నారు. సోమవారం రాత్రి గోనెగండ్లలోని బాషా ఫంక్షన్ హాలులో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బుట్టా రేణుకకు ఎంపీపీ టీ.నసురుద్దీన్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ.. ముస్లింలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని వివరించారు. సీఎం జగనన్న ముస్లింలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పించడంతో నేడు గ్రామస్థాయి నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు అనుభవిస్తున్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఏడుగురు ముస్లింలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించారని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించేందుకు టీడీపీ, బీజేపీ కూటమి కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఆ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గోనెగండ్లలో శ్మశానం, ఈద్గా, మసీదు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింలు ఐక్యతగా ఉండి కుట్రలు పన్నుతున్న కూటమిని నమ్మకుండా, వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ముస్లిం మైనార్టీ జిల్లా నాయకుడు రియాజ్ అహమ్మద్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్‌బీ మన్సూర్, డాక్టర్ ఉస్మాన్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీపీ టి.నసురుద్దీన్, కోఆప్షన్‌మెంబర్ రావూఫ్, శివ నీలకంఠ, అల్లబా, అల్లబండ గౌస్, చికెన్ రాజా, రఫిక్, జహంగీర్, నదిముల్లా, మబువలి, రహిమాన్, ఖాజా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

‘పది’ంతల సంతోషం

ఎమ్మిగనూరు నియోజకవర్గం



ఏ.పూజ	తిరుమలమ్మ	ఎం.శిల్ప	కె.సుజన	జి.రాజ్యలక్ష్మి	యు.తులసి
558 మార్కులు	564	552	587	587	579



డి.వర్ష	పి.సాయిసాత్విక్	ఆర్.జ్యోతి	గొల్ల శ్రావణి
558	576	573	568

సాక్షి నెట్‌వర్క్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో ఆయా కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పలువురు పేద కుటుంబాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫలితాలతో ప్రభంజనం సృష్టించడం విశేషం. గతేడాదితో పోల్చితే ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లలో అన్ని వసతులు కల్పించడంతో పాటు డిజిటల్ విద్యాబోధన, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, విద్యాశాఖ అధికారుల ప్రత్యేక శ్రద్ధ , విద్యార్థుల కృషి, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ఆలూరు నియోజకవర్గం



కావ్యశ్రీ	కె.స్వాతి	సబిహా	రంజిత్‌కుమార్
578	573	568	567



కె.అక్షయ	ఆర్.హిందుజ	హుసేనమ్మ	ప్రవీణ్
565	560	558	554

పత్తికొండ నియోజకవర్గం



వడ్డె జయసుధ	జె.చైతన్య	కె.హారిక	కురువ సుష్మిత	ఎం.మనీషా	ఎం.రజిత
583	578	573	572	571	569



ఎం.చిట్టి	ధరణి	కొలిమిషమీరా	జంగమ భార్గవి	ప్రియదర్శిని	వి లిఖిత	జిసి.జ్యోష్ణ
567	564	563	562	557	556	555

పక్కీరప్ప తాత ఉత్సవాలు ప్రారంభం

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో అవధూత పక్కీరప్పతాత ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులు తమ ఇలవేల్పు పక్కీరప్ప తాత స్వామి వారికి ఆకుపూజ నిర్వహించారు. పూజలకు విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. రాత్రి స్వామి ఉత్సవమూర్తిని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. సర్పంచ్ విజయుడు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం


వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని ఆ పార్టీ యువ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని మంగంపల్లె, కాశాపురం, బింగిదొడ్డి గ్రామాలలో పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మన రవి రెడ్డి, దేశాయ్ సమీర్‌కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సుంకన్నలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవమ్మను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఆయా గ్రామాల నాయకులు జగన్‌మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, రాజు, వెంకట్, రాముడు, చంద్ర, కృష్ణుడు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు


అమకతాడులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

కృష్ణగిరి: పేదలకు అందుతున్న సంక్షేమం, గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేశ సుభాషిణి, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు పిలుపునిచ్చారు. వారు సోమవారం మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో సర్పంచ్ బోయ సర్వేశ్వరతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ సీఎం జగనన్న ఐదేళ్ల పాలనలో చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి వివరించారు. ప్రభుత్వ పాలనను గ్రామ స్థాయికి తీసుకొచ్చారని వివరించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించుకునేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. మాజీ ఎంపీటీసీ మధుసూదన్‌నాయుడు, మహేశ్వరరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలమిన్నల, బ్రహ్మానందరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బూడిద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.